# లెటజ్ ఫేసిట్

జ్వాలాముఖి

"నమస్కారమండీ - మీతో... కొంచెం మాట్లాడాలి...అనుమతిస్తారా" అంటూ ఒక అమ్మాయి గులాబీ మొక్కల్ని సరిచేస్తున్న గృహిణిని ఇంటిగేటు బయటనుండే పలకరించింది. అలా డిస్టర్బ్‌చేసిన అమ్మాయి వైపు పాటించి చూచి గేటు తీసి లోనికి రమ్మని తాను ముందుకు నడుస్తూ ఆ అమ్మాయిని డ్రాయింగ్ రూమ్‌లోకి రానిచ్చింది గృహిణి. వచ్చినమ్మాయికి అలంకరణలు లేకున్నా కొట్టొచ్చినట్లువుంది. ఛాయనచాయ—తెల్లనిచీర—ఎర్ర కుంకుమ. చేతిలో పుస్తకాలు అవీ లావుపాటివి-వచ్చినమ్మాయి కళ్ళకాంతి గృహిణి గృహాలంకరణను, బయటి గులాబితోటను పేలవం చేస్తున్నది.

ఇద్దరూ ఎదురెదురుగా సోఫాలో కూచున్నారు. గృహిణి 'ఏమిటీ విషయం? అన్నట్లు ప్రశ్నార్థకంగా చూస్తూ స్టేటస్‌ను ప్రదర్శిస్తూంది. కూర్చొని చీర కుచ్చిళ్ళను జతచేసి బార్డరును సరిచేసింది. అన్నివిధాలా మ్యాచింగును చెక్‌చేసుకుంటున్న గృహిణిని ఆ అమ్మాయే విషయంలోకి దించడానికి డెలికసీ పరిధిని దాటింది.

"నా పేరు కల్యాణి. లోకో డ్రైవర్ రంగారావుగారి అమ్మాయిని. ఈ లాలాగూడ రైల్వేకాలనీలోనే వుంటున్నాం" వివరాలు వింటూన్న గృహిణి అసలు విషయమేమిటన్నట్లుగా కల్యాణి కళ్ళల్లోకి చూసి, చూపు నిలిపింది.

"వచ్చిన పనంటారా! ఈ క్వార్టర్సు దాటాక గుడిశలున్నాయి. అవన్నీ పోర్టర్ల పాకలు. దాన్ని 'మక్దూంకాలనీ' అంటారు. రైల్వే పోర్టర్లకు ఒక రెగులర్ జీతంకాని- జీవితంకాని ఉండదని మీకు తెలిసే వుంటుంది. ఆ అనిశ్చిత జీవితాలకు వెలుగునీయాలని రాత్రిశాల పెట్టాం—పోర్టర్ల పిల్లలకు స్కూలు నడుపుతున్నాం. నిధులు,భవనాలు,రైల్వేవారి గుర్తింపులు లేవు. కారణం పోర్టర్లు రెగులర్ ఉద్యోగులుకారు కాబట్టి. రైల్వే స్కూల్లోకి వెళ్ళే సదుపాయం ఆ పిల్లలకు లేదు. వాళ్ళు తమ తల్లిదండ్రులతోబాటే కూలినాలి చేసుక బతుకుతారు. వ్యవధి తక్కువ. అలాంటి పిల్లల్ని పోగుచేసి చదువు చెబుతున్నాం. శ్రమదానంతో పాకల పాఠశాల కట్టాం. మాకు సైన్సు చెప్పేవారు లేరు. ఉదయం పిల్లలబడి, మధ్యాహ్నం స్త్రీలబడి, రాత్రికి వయోజనుల బడి నడుస్తాయి. మధ్యాహ్నం ఆడపిల్లలకు సైన్సుపాఠాలు మీరు తీరిక చేసుకొని గంటైనా చెబితే...."

"నాకలాంటివాటిమీద ఇంటరెస్టు లేదు" విసురుగా సమాధానమిచ్చి లేచి నిలుచుంది.

"సరే వస్తానండి" అని నమస్కారం చేసి కల్యాణి బయటికి నడచివెళ్ళింది. దభాలున ఇంటి తలుపులేసింది గృహిణి. కల్యాణి వెనక్కి తిరిగిచూడలేదు. గేటు తీసుకొని వెళ్ళిపోయింది. అలా వెళ్తున్న కల్యాణిని ధిక్కారంతో చూద్దామని కిటికీలోంచి తొంగి చూసింది గృహిణి. ఎత్తైన ఆ అమ్మాయి వెనక భాగంలో పొడుగ్గా వేలాడుతూన్న జడ కల్యాణి తీవిని రెండింతలు చేసింది. ఆమె నడకలో చూపులో స్పష్టత కనిపిస్తూంది. సంస్కారం ఆమెను నడయాడే కాంతిలా చేసింది. ఇవన్నీ చూస్తున్న గృహిణి నిజంగా డిస్టర్బ్ అయింది. జడను ముందుకు పడేసుకొని ఫెమినా తిరగేస్తూ పడగదిలోకి పోయింది. మంచంమీద వాలిపోయింది... కునుకు....

గులాబీలు విరబూచిన పూలమొక్కను ధిక్కరిస్తూ ఆకాశం అంత ఎత్తుగా లిల్లీ పూవు ఎదిగిపోయింది. గులాబీపూవులు గాలికి ఆడిఆడి రెక్కలై రాలిపోయాయి. లిల్లీ పూవు చెక్కు చెదరలేదు. యింకా నవ్వుతూంది....కల లాంటిది చూసిన గృహిణి "ఛీ" అంటూ లేచి చేతి గడియారం చూసుకుంది. మధ్యాహ్నం మూడయింది. ఈ రోజూ గోలకొండ ఎక్స్‌ప్రెసు లేటా అనుకొని విసుక్కుంటూండగా కాలింగ్‌బెల్.... వెళ్ళి తనే తలుపు తీద్దామనుకుంది. కల్యాణి జ్ఞాపకం వచ్చి "లక్ష్మీ!" అని పిలిచి తలుపు తీయమంది. పనిపిల్ల తలుపుతీసి అయ్యగారొచ్చినట్లు చెప్పి పెరట్లోకి వెళ్ళింది.

ఎదురుగా వస్తున్న అయ్యగారు అమ్మగార్ని పలుకరిస్తున్నారు.

"హల్లో డియర్! ఈ రోజూ బండి లేటు. అంతా ముగించుకొని వచ్చేసరికి మూడయింది. సారీ."

"సారీ మామూలేకదా, సరే గుడ్డలు మార్చుకోండి. ఆకలేస్తుంది." అయ్యగారు అన్ని పనులు అయిదునిముషాల్లో ముగించుకొచ్చి డైనింగు టేబిల్‌ముందు ఆవురావురుమంటూ వాలాడు. అన్నీ వడ్డించిన గృహిణి ఫ్రిజ్‌లోంచి పళ్ళు పెరుగు తెచ్చి పక్కన చేరింది భోజనానికి. భోజనాలుచేస్తూ మాట్లాడుతున్నారు.

"డియర్ తలుపు నీవు తీయలేదేం?"

"మీరో కాదో అనుకొని లక్ష్మిని తలుపు తీయమన్నా."

"ఈవేళప్పుడు నేనుకాక మరెవరొస్తారు? పోస్టుమ్యాన్ తప్ప—"

"ఎందుకు రారు? జనోద్ధారకులు కదా!"

"ఎవరొచ్చారు?"

"వచ్చారులే—లేబరు బోరు."

"సుశీలా! లేబర్ని బోరు అనవచ్చా—వారు లేకుంటే రైళ్ళేవి? మనకు కూడేది? మీ నాన్నగారి కొబ్బరితోటలేవి?"

"స్వామీ చాలు. గుత్తొంకాయ కూర తినండి. ఇంకా ఆమ్లెట్టు, పాయసం, మరీ ముఖ్యంగా, మీకిష్టమైన ములక్కాడ చారూ వున్నాయి. ఇంకా ఆవకాయ అధ్యాయం దాటలేదు."

"వెరీ గుడ్! మై స్వీట్—ఏమిటి విశేషం?...."

"శ్రావణమాసం ప్రారంభం. ఎ గుడ్ స్టార్ట్ విత్ స్వీట్."

"ఓహో సోమవారాలు మంగళవారాలు శుక్రవారాలు వరలక్ష్మీవ్రతాలు—ఒకటే తిరణాల—నీ టయిటింగుకి తగిన ఉపవాసాలు-స్టేటస్ పేరంటాలు"

"ఏది చెప్పినా లెక్చరే—ఒకటే వస

జ్యోతి

పిట్ట.''

"అవును కోడిపెట్టా—అన్ని వారాలు కాలక్రమమైనప్పుడు — ఒకదానికి ప్రాముఖ్యత, ఒకదానిపట్ల నిర్లక్ష్యం—ఎగుడు దిగుడు సమాజం అధోగతి. శాస్త్రీయ పరిజ్ఞానంవున్నవారు ప్రతిరోజూన తర్కబద్ధంగా ఆలోచించగలరు.నీవు పైమ్వ గ్రాడ్యుయేటువి కావి ఏం లాభం! పడగ్గదిలో కూడా దేవుని పటాలే! మనిషివి రేషనల్ ఏనిమల్ అన్నారు. కావి ఏనిమల్స్‌గానే వున్నారు స్టేటస్ మనుషులు."

"ఇక చాల్లెండి—తినండి. నాస్తికవాదం తాకు గిట్టదు. మీ గోరాపోయినా మీకు బుద్ధి రాలేదు."

"సుశీలా బీ హ్యూమన్! గోరా పేరెత్తే వైతికార్హత నీకులేదు. ఆ మహానుభావుడు మనలాగే మనకంటే బాగా స్టేటస్‌గా బతికి వుండగలిగేవాడు. నీలాంటి మూఢుల భ్రమలకు వ్యతిరేకంగా జీవితమంతా సకుటుంబంగా పోరాడాడు. తెలుగు చిత్ర రత్నాల్లో గోరా మహానుభావుడు-నాకు గోరాకు పోలికే లేదు."

''మీరూ నాస్తికులే కదా.'

''మేనరికం మెహర్బానీ కింద బతుకుతూన్న అనాధను-దేవలవారి వాసాను దాసుడను-మామగారి అగ్రహాను గహ విదగ్ధుండను. దక్షిణ మధ్య రైల్వే గార్డుండను."

"అయ్యో స్వామీ బాలవ్యాకరణం బోల్తా పడుతుంది. చిన్నయసూరి సమాధుల్లోంచి పరుగెత్తుకొస్తాడు. చాలు-అయినా మీరు మా వూళ్ళో ఉండమని బతిమిలాడినా వున్నారా! మామగార్ని, పెంచి పెద్దచేసిన పెద్దను ధిక్కరించి స్వాతంత్ర్యం ప్రకటించాడు. విజిల్ ఊదుతూ 'గోలకొండ' గోపాల కృష్ణులయ్యారు."

''ఏంలాభం సుశీలా! అగ్ర రాజ్యాల మధ్య అడుక్కుతినే బడుగుదేశంలాంటి బతుకు నాది-అటు ప్రైవేట్ సెక్టార్ కొబ్బరితోటల కోదండరామయ్యగారు సాక్షాత్తూ అమెరికా వ్యూహం-ఇటు రైల్వేవారి పబ్లిక్ సెక్టార్ పద్మవ్యూహం-మధ్య నీవు గులాబీల అందమైన దళారివి-నా స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు గానుగెద్దులాంటివి.''

''మీతో వచ్చిన చిక్కేఇది-ఏం మాట్లాడినా పార్లమెంటు చర్చ కాన్లిఫ్లక్ట్-పోలిమిక్సు.''

''పార్లమెంటు అనకు....సరే....అను-మీరంతా ఒకటి నేను బ్రూట్ మెజారిటీ కింద మాట్లాడడానికి సమయం దొరకని హక్కుల విచిత్ర పదార్థాన్ని-కోపంవస్తే వాకౌట్ను."

''తిండి వాకౌట్‌దాకా రాలేదు.కానీయండి. ఒకటే వాగుడు-ఖండనమండనలు.''

''నీవు పలాయనవాదివి సుశీలా-నిజాన్ని ఎదుర్కోలేవు" వంకాయ ముక్క కొరికాడు.''

''నేను పలాయనవాదినా .... పలాయనవాదినా'' అంటూ పెరుగుగిన్నె ఆయన ప్లేట్లో గుమ్మరించింది.

''కాదు మూఢనమ్మకాల ముద్దరాలివి-బయటి వాస్తవిక సమరశీల జగత్తులోకి రాదలచని రాకుమారివి. ఒంటి స్తంభం మేడలాంటి కొబ్బరి బొండాం చెట్టువి.''

''ఏంటీ యెధవ పోలికలు-ఇంత సన్నగా వుంటే కొబ్బరి బొండాం అంటారా.''

''బోండాలు పెద్దవి-చెట్టు సన్నం.''

''వేణూ నీలో ప్రబంధకవి లక్షణాలున్నాయి.''

''పారిజాతాపహరణం చేయమనకు-పారిజాతం తెమ్మంటే చస్తా-భుక్తాయాసం-పూలన్నీ నీకే కావాలంటావు-యమస్వార్థం''

''నేను స్వార్థపరురాలినా....హద్దు పద్దు లేదు నోటికి''-అంటూ పెరుగన్నం ముగించిన వేణు ప్లేట్లో పాయసంగిన్నె గుమ్మరించింది.

''సుశీలా-ఇక్కడా నీ స్వార్థమే - నీకు పెరుగు పట్టదు కాబట్టి పెరుగు గుమ్మరించావు-నీకు పాలన్నం కావాలి - పసిదానివి కదా!-అలాగే పాయసంవద్దు వళ్ళు చేస్తుంది. నేను లావవ్వాలి-నీవు సన్నబడాలి - నేను గున్నేనుగు-నీవు సన్నపీనుగు-మీ అమ్మ



లెక్కలేమంటారు!-ఈడు జోడూలేని జంట చూడండి.''

''వేణూ నిన్ను ని ్ను....ఏంచేయాలి! ....'' అంటూ పాలన్న చేయితీసి చెంపకు రాసి లేచిపోయింది.

''ప లా య న వా దీ విషమపరిస్థితుల్ని ఎదుర్కోలేవు - వస్తున .... పెరుగన్నం చేయి-పాయసంచేయు - వకాయవేళ్లు-గుడు గుడు గుడు గుడు గుడు!

''వేణూ! మొఖం డై పోతుంది-మళ్ళీ కడుక్కోవాలి....వద్దు ఛ్....'' అంటూ వాష్‌బేసిన్ దగ్గర వెనక్కి జరుగుతూ బతిమి లాడుతూంది___

''అయితే రెండు చేతుల్తో చెవులు పట్టుకో''!-ఆత్రంగా అం గే ఎంగిలి చేతితో చెవుల్ని పట్టేసింది-''ఛీ' అంటూ వాష్ బేసిన్ దగ్గర చేయి, వి కడుక్కోవడం వేణు నవ్వడంతో ఒక ఘ ట్టం ముగిసింది___

ఇద్దరూ చేతులు తుడ చుకుంటూ పడగ్గది లోకి వచ్చారు....

''సుశీలా! ఇంతకూ అప్పుడు వచ్చిన వారెవరు?'' ఇద్దరూ వ ంచంమీద కూర్చు న్నారు.

''పడగ్గదిలో కూడా ాలిటిక్సు తప్పవా స్వామీ?''

''ఆటుపోట్లున్న సమ ద్రంలో బలమైన ఓడవుంది-మామూలు ప్ర యాణీకులున్నారు-ఏర్‌కండిషన్డు గ దు ల్లో అదృష్టవంతు లున్నారు-కెరటాలు పెరిగా యి-ఓడమునిగింది. ఏర్‌కండిషన్డు గది కూడా మ ునిగింది-సంక్షోభిత సమాజంలో ఒంటి స్తంభ మేడలో వున్నా, వాతావరణం నిన్ను నిరం తరం వేధిస్తూ మన శ్శాంతిని భగ్నం చేస్తుంది' అని చెబుతూ వేణు పచార్లు చేస్తున్నాడు___

''వేణూ విను-ఒక ప తికేళ్ళ అమ్మాయి వచ్చింది-పేరు కల్యాణి.'

''బడిపంతులు పనిచే యమనుంటుంది___ నీవు గెటవుట్ అనకపో నా-వెళ్ళిరండి అని అనుంటావు.''

''నాకు మర్యాదలేదం రా?''

''కాన్వెంటు మ్యానర్ ం ఎందుకులేదు? సమాజం చూసే కళ్ళు త ).''

''మీ కల్యాణి ఎ దుకా పనిచేయ కూడదు?''

''ఎన్నని చేస్తుంది యూనివర్సిటీలో రీసెర్చి-రాత్రి పాఠశాల-ి ద్యార్థి ఉద్యమం-ఆ మధ్య అసభ్యకరమైన సినిమా పోస్టర్లకు వ్యతిరేకంగా ఉద్యమం నడిపి నిర్బంధం పాలైంది కూడా___''

''ఇదంతా మీ సలహానేనన్నమాట-''

''ఎన్నోసార్లు యూనియన్ ఆఫీసులో కలిసి ఈ విషయం చెప్పింది - నీకెప్పుడూ గుండెను బలహీనంచేసే చెత్త పుస్తకాలు విషన్లు-తప్పితే నోములు వ్రతాలు - చెబితే చేస్తావో లేదో అని తాత్సారంచేశా-తననేవచ్చి అడగమన్నా - కాస్త కల్యాణికి చేదోడు వాదోడుగా వుండరాదూ - పోర్టర్ల పిల్లలకు నల్లక్షరాలో స్తే జీవితాంతం జ్ఞాపకం చేసు కుంటారు? బీయస్సీ చదువుకు ప్రయోజన మైనా చేకూరుతుంది. శ్రమ జీవులమధ్య తిరిగితే మెదడు తుప్పైనా వదులుతుంది-లేనివాళ్ళ జీవితాలు తెలుస్తాయి!

''అయితే నన్నెళ్ళి పాకల్లో పాఠాలు చెప్పమంటావ్?''

''కాదు-ఈ రాజప్రసాదంలో పిల్లల్ని కనమంటాను.''

''ఛీ! ఫిగర్ పాడైపోదూ - ఆడదానికి అందం ప్రధానం.''

''అది మూణ్నాళ్ళ ముచ్చట - ఈ చెత్త పుస్తకాలు చదివే బదులు పంతులు పని చెయ్యి.''

''లోకకల్యాణం బాధ్యత-కల్యాణిదే.''

''ఈ దేశంలో లాక్టోకాలమిన్లు-కాస్మెటిక్ మెరుపులు సహస్రశిరచ్ఛేద అపూర్వ చింతా మణులు, చిత్రాంగులు, మహాత్ములు, మాయల మారాఠీలు కుంభమేలాలాగా ఊరేగుతున్నారు. తోటిమానవుల కల్యాణం చూసే కల్యాణులు అరుదు. వారే దేశానికి ఉజ్వల భవిష్యత్తు.''

''వేణూ మళ్ళీ లెక్చరు-చెక్. రెస్ట్'' వేణు ముందు కుర్చీలో కూర్చొని పేపరు చూస్తూ ''పేపరు చూశావా!'' అన్నాడు.

''రాజకీయాల బోరు.''

''సమాజం కునేగా మరికొళందు కాదు కొబ్బరితోటల కల్పవల్లీ.''

''పోనీ జాబిల్లీ___విశేషాలు చెప్పు మీతా క్కి.''

''జనతా సంక్షోభం ఇంకా తెమలలేదు.... పోలరైజేషన్ జరగాలి స్వామీ! ఏడుకొండల మీది కెళ్తున్నా బస్సు లోయలో పడి పోయింది....''

''డ్రైవరు నిర్లక్ష్యం!''

''డ్రైవర్ని నిర్లక్ష్యంగా ఎందుకు తోల నిచ్చాడు వడ్డీకాసులవాడు. భ క్తుల్ని కాపా లని దేవుడికి లేదా! అంతా అజ్ఞానం-దైవం మేలుకువ భౌతిక వాస్తవికత-వాణ్ణి గాఢం పరిచేట్లు 'గోవిందాలు' కొట్టుంటారు శిఖామణులు___కథ ముగిసింది___వైకుంఠ చేరారు___''

''వేణూ నా స్త్రీత్వం పనికిరాదు.''

''సుశీలా-ఆత్మవిశ్వాసం లేనివాళ్ళు ప శక్తినినమ్ముతారు. నాకు ఆత్మవిశ్వాసంవుంది వైరుధ్యాలమధ్య పోరాడే తర్కంవుంది. నే పుట్టి నా స్తికుణ్నికాను గోరా ఆగిపో చోటు నుండి ఇంకా ముందుకు నడిచే గతితార్కిక భౌతికవాదిని.''

''నెక్స్ట్''

''మిగతా వారితో సమానంగా రైల్వేవారికీ ఈయాలని డిమాండ్. భూ లింగం కమిటీ సిఫారసుల్ని కార్మికస త్రోసిపేత-గుడ్ మళ్ళీ రైలుసమ్మె తప్పదు.

''మళ్ళీ సమ్మెచేస్తారా? ఇక మీకు క పడరు. సమ్మెలెందుకండీ?''

''రావలసిన హక్కురాకపోతే సమ్మె విన వేరే మార్గం లేదు కార్మికునికి.''

''ఆ తరువాయి.''

''సమ్మెనోటీసుకు చర్చలు-నేను యూని యనాఫీసుకెళ్ళాలి.''

''చాలు స్వామీ-కొంపముంచకండి-పడు కోండి.''

వేణు పేపరు పడేసి విశ్రమించడాని పడక చేరాడు-అక్కడ చేరిన సుశీల త నిమిరి ''సుశీలా నీ తల్లో తెల్లవెంట్రుక... హాహా.''

''ఛీ! నిజంగానా....పీకేయ్....''

''ఇదుగో చూడు-ఎన్నని పీకాలి... ఒకటి రెండు....మూడు....''

''చాలు...తేలుకుపెత్తనమిచ్చినట్లుంది నీవు గుండె దడ పుట్టిస్తావు.''

''మళ్ళీ అదే అవాస్తవిక దృష్టి. నిజాన్ని భరించగలగాలి. హేతుబద్ధంగా ఆలోచించు''

''తెల్లవెంట్రుకలుఅసహ్యమండి.పిల్లలేరి పాతికేళ్ళు దాటలేదు. యదేమిటని చోద్యంగా చూస్తారు!''

''ఒకరేమను కుంటారోనని భేషజంగా బ కొద్దు-నిజమైన జీవితాన్ని గడపాలి. తెల్ల వెంట్రుకలు కొందరికి త్వరగా వస్తాయి. శ్రావణమాసాలు, మంగళగౌరీ వ్రతాలు వాటిని ఆపలేవు. ఇదొరకకమైన

జారే నయావలస విధానం. శాంతియుత సహజీవనంలో సంక్షోభానికి చిహ్నం.''

''మళ్ళీ లెక్చరూ గిరీశం మీ తాతగారా!''

''మధురవాణి మీ నానమ్మా....కొట్పరితోటల ముసలిదేవత నిద్రపో''

''ముసలి అంటే....చూడు''

''సుశీలమ్మ ముసలి పెళ్ళికూతురాయనే''

''ఏయ్—''

''ఇంకా కాని షాంపూలు—వాసననూనెలు....''

''పగటిపూట నిన్ను దగ్గరికి రానీయడమే నా తప్పు''

''తప్పు చేయలేదు భామా! తప్పుచేయనో భామ....ఫిగర్ పోవునో లేమా! బ్రహ్మచర్యమే కామ....

''అన్నీ ఎగతాళే నీకు....'' ఎగురుతున్న వేణువైపు చూస్తుండగానే డ్రస్ చేంజ్ చేసుకున్నాడు....

''ఇప్పు డెక్కడికి!''

''యూనియన్ ఆఫీసుకి-అంతా వస్తారు - లేటెస్ట్ డెవలప్ మెంట్స్ తెలుస్తాయి....కనుక్కొస్తాను.''

''ఇక వచ్చినట్లే....''

''రాను....నాకు ముసలిపెళ్ళాం వద్దు.''

''అలా అన్నావంటే తంతా....'' అంటూ దిండ్లు విసురుతోంది. పనిపిల్లను పిలిచి టీ రెడీ చేయమంది. డ్రస్ అయ్యే లోగానే టీ-టీ తాగి వేణు పరుగెడుతుంటే-

''నాధా ఇది న్యాయమా!'' అని నాటకాభి నయం—

''ఇది శ్వేతకేశవర్ధినీ న్యాయం డియర్-వస్తా....

''వస్తే జాతర—పోతే గాభర....''

* * *

గంభీరమైన సముద్రంలో ఆటుపోట్లు తన్నుకొచ్చినట్లే వేణూ సుశీలల సుఖమయ జీవితంలో పరిస్థితులూ తన్నుకొచ్చాయి— యూనియన్ గొడవల్లో వేణూ తిరుగుతున్నాడు. రైలు సమ్మెను విచ్ఛిన్నంచేయాలని ప్రచారసాధనాలు దొంగ యూనియన్లు చివరకు కవి సమ్మేళనాలు నిత్యనిమగ్నమై వున్నాయి. సుశీల తల్లిదండ్రుల దగ్గరికి వెళ్ళే వ్యవధికూడా లేదు. రాజీ కుదురుతుందనుకున్న సమయంలో ఒక కార్మిక నాయకుణ్ని పోటీ యూనియన్ వాళ్ళు చావగొట్టేశారు. ఉద్రేకాలు పెరిగాయి. రాజీబేరానికి రావలసిన ప్రభుత్వం భీష్మించుక కూచుంది. రైల్వేలో యువక కార్మిక సంఘాలు సమ్మెకే సిద్ధపడ్డాయి. జాతి జీవితంలో సంక్షోభం పెరిగింది. ఆర్థికమాంద్యం పరిస్థితుల్ని తట్టుకోలేక పోలీసుల్ని రంగంలోకి దించింది ప్రభుత్వం. రైళ్ళు ఆగిపోతున్నాయి.

సమ్మె జోరుగా సాగుతూంది. ఎలాగైనా ఇంజన్ డ్రైవర్లను పట్టుకెళ్ళి రైళ్లు నడపాలని భీభత్సం మొదలైంది. లాలాగూడ వర్క్‌షాప్, చిలకలగూడ, సీతాఫల్‌మండి మహోద్రిక్తంగా వుంది. పోలీసులు ఇళ్ళమీద పడుతున్నారు. కాలనీలో వుండే ఉద్యోగుల్ని పనులకు లాక్కెళ్తున్నారు. రానన్న వాళ్ళను జైల్లో తోస్తున్నారు. కల్యాణి తండ్రి జైలు పాలయ్యాడు.


మల్లెపూలకన్నా మత్తెక్కించే హాయి!
మా కొత్త నవలలు చదివితే కలుగు ప్రతిరేయి

ఈ నాడు శరపరంపరగా వస్తున్న నవలలన్నీ ఒకే మోస్తరుగా వుండి విసుగు కలిగిస్తున్నాయని కొందరి కామెంట్. పాఠకలోకాన్ని విశేషంగా రవళింపచేసిన సీరియల్ నవలా సముద్రం నుంచి ఏరిన నవలా రత్నమాలను మీ అభిమాన ప్రచురణ సంస్థ సగర్వంగా సమర్పిస్తోంది.



ఈ నాటి వనితా వాణి

| | | |
|---|---|---|
| తిరుగుబాటు | | 6-00 |
| చెలగాటం | | 6-00 |
| దారితప్పిన తండ్రి | | 6-00 |

త్వరలో: డాక్టర్ ఐ లవ్‌యూ

| | | |
|---|---|---|
| అర్పణ | డాక్టర్ కె. వి. కృష్ణకుమారి | 7-50 |
| రాగమాలిక | మాధవపెద్ది పుణ్యశీలాప్రసాద్ | 7-50 |
| శాంతితీరం | చక్కిలం విజయలక్ష్మి | 6-00 |
| తండ్రులూ - తీర్పు మీదే | ,, ,, | 6-00 |
| పూలనావ | గోవిందరాజు సీతాదేవి | 6-00 |
| అమృత హృదయాలు | యలమంచిలి ఝాన్సీలక్ష్మి | 6-00 |
| తల్లి చాటు బిడ్డ | కవనశర్మ | 6-00 |

పాఠకలోకాన్ని పరవశింప చేస్తున్న

| | | |
|---|---|---|
| అగ్నిపూలు | యద్దనపూడి సులోచనారాణి | 10-00 |
| పారిపోయిన చిలక | పురాణం సీత | 7-50 |
| సావిత్రి | చివుకుల పురుషోత్తం | 7-50 |
| సుందరి | ,, ,, | 6-00 |

* ఈ నాడు వెలువడుతున్న నవలలతో పోల్చిచూస్తే ... వెలకు లభించేవి నవభారత్ ప్రచురణలే! అన్ని బుక్ స్టాల్స్‌లోనూ లభించును.

నవభారత్ బుక్ హౌస్ :: ఏలూరు రోడ్డు, విజయవాడ-2

నిర్బంధకాండకు వ్యతిరేకంగా కల్యాణి యూనివర్సిటీ విద్యార్థుల్నీ, మేధావుల్నీ, కార్మికుల్ని కార్మికుల పిల్లల్ని కలిపి పెద్ద ఊరేగింపు తీసింది. మధ్యలో లాఠీఛార్జి జరిగింది. రెచ్చిపోయిన జనం పోలీసుల ముక్కు బట్టి మూడు చెరువుల నీళ్ళు తాగిస్తున్నారు.

కల్యాణిని ఆమె తమ్ముణ్ణి నిర్బంధించడానికని కాలనీ అంతా వెదుకుతున్నారు పోలీసులు. రాత్రిపూట లైట్లు రావడంలేదు. కాల్పులకు నిరసనగా, సంఘీభావ ప్రదర్శనగా మిగతా కార్మికులుకూడా సానుభూతి సమ్మె చేస్తున్నారు. పోలీసులకు ప్రజలకు సందు గొందులలో పోరాటం సాగుతూంది. చచ్చిన వారు, పట్టుబడినవారి లెక్కలు తేలడంలేదు. ప్రతిపక్షాలు వణుకుతూ ఏం చేయాలో తోచక మౌనం వహించాయి. కొందరు ఖండన మండనల్లోకి దిగారు. పత్రికలు [illegible]కులో అమ్ముడుపోతున్నాయి. కరపత్రాల వర్షానికి అంతులేదు.

ఆ రాత్రి కర్ఫ్యూ విధించారు. రైల్వే కాలనీలో జనం మూకను తరుముతూ పోలీసులు పరుగులు తీస్తున్నారు. దౌర్జన్యకాండ కొనసాగుతూంది. పోలీసులు దెబ్బతిన్న పాముల్లా పగబట్టి తిరుగుతున్నారు. దొరికిన యువకుణ్ణల్లా చితకతంతున్నారు, గురిపెట్టి కాలుస్తున్నారు.

జనం గోలచేస్తూ పరిగెత్తిన చప్పుడు విన్నది సుశీల. కిటికీలుకూడా మూసివేసింది. లైట్లారిపోయినా కొవ్వొత్తులతో బిక్కు బిక్కుమంటూ పనిపిల్ల లక్ష్మితో కాలక్షేపం చేస్తూంది.

తన తండ్రిని కూడా పట్టుకెళ్ళినట్లు చెప్పి లక్ష్మి నేలమీద నిదురపోయింది. సుశీల నిద్ర రాక గడియారం చూస్తూ కూచుంది. రాత్రి రెండు కొట్టారు.

తలుపు తట్టిన చప్పుడు - లక్ష్మిని లేపి మెల్లగా వెళ్ళి తలుపుతీసింది. వచ్చిన బూట్ల భైరవుడు మీసాలున్న సాయుధ పోలీసు— లోనికి రావడంతోనే లక్ష్మిని తలమీద బాది కింద పడేశాడు. పన్నెండేళ్ళ బక్కచిక్కిన పిల్ల పెనుగులాడి స్పృహతప్పి పడిపోయింది. తలుపేసి సుశీలమీద పడ్డాడు. ఓపికున్నంత సేపు ఇల్లంతా తిరిగింది. దొరికిన ప్రతి చిన్న దాంతో దాడిచేసింది. పూజగదిలో వున్న ప్రతి వస్తువుతో కాముకుణ్ణి కొట్టింది. దేవుని పటాలు పగిలిపోయాయి. పడగ్గదికి పరుగెత్తి గెడపెట్టింది. విరగ్గొట్టి దూరాడు పశువు— ప్రతిఘటిస్తూ చిందరవందరచేసి ఆత్మరక్షణ కోరింది. రాధాకృష్ణుల దేవుని పటాలతోదాడి చేసింది ఏం లాభం?

కంచి కామాక్షి, మధుర మీనాక్షి, కాశీ విశాలాక్షి, కనకదుర్గ, నరసింహస్వామి, భద్రాద్రిరాముడు, కాశీ విశ్వేశ్వరుడు, శబరిమలై అయ్యప్పన్, మురుగన్, సుబ్రహ్మణ్యేశ్వరస్వామి, విఘ్నేశ్వరుడు, ఏడుకొండలవాడు, బీబీనాంచారమ్మ అన్ని దేవతలకూ పడి పడి దండాలుపెట్టింది. ముడుపులు చెల్లిస్తానంది—సాయిబాబాలు, అమ్మలు వగైరా నయాదేవుళ్ళ మహాత్మ్యాలను కోరింది....ఏం లాభం?—పశుకామం జయించింది. ముద్దు కడుతున్న మంగళసూత్రం ముక్కలై బూట్లకింద నలిగింది. ఆకలిగొన్నవాడు సంస్కారం చెప్పబడనివాడు - నాగరికత నేర్పబడనివాడు సంస్కృతి ఛాయలకు రానివాడు, కండబలంతో పెరిగి కండబలంగా వుండి కొవ్వు రాజ్యానికి పనికొచ్చే కేవలం కొవ్వుగాడు కామం తీర్చుకొని వెళ్ళిపోయాడు. రెక్కలై రాలిన గులాబి తొడిమలా ఎందుకూ పనికిరాని దేవుళ్ళ పటాలమధ్య వరలక్ష్మీ వ్రతం నిర్వీర్యతలా పడుంది శీలం చెడిన ఈ దేశం సుశీల.

కర్ఫ్యూ సడలించగానే జనం కోలాహలం మొదలైంది. ఆస్తి ప్రాణనష్టాల జాబితాలు - శీల నష్టం ఇంకా పరిగణనకు రాని పరువు ప్రతిష్ఠ-ఉదయం ఏడింటికి లేవగల్గిన గాయాల లక్ష్మి పరిగెత్తికెళ్ళిన కల్యాణి తమ్ముడు వైద్యవిద్యార్థి కిశోర్‌ని తీసుకొచ్చింది వెనక ద్వారంగుండా. వచ్చాడు చూశాడు-మందులు, ఇంజక్షన్లు చెప్పాల్సినవిచెప్పి వెళ్ళిపోయాడు. గుడిశలవాళ్ళొచ్చారు. ఇల్లు సర్దారు. ధైర్యం చెప్పారు.

ఉద్యమకారులకు అధికారులకు రాజీ కుదిరింది. ప్రతిపక్షాలు సంతకాలు పెట్టాయి. సమ్మె విరమణ జరిగింది. హక్కులు డిమాండ్లు శంకరుడి మాయావాదంలా మెలికలు తిరుగుతున్నాయి. మృతుల కుటుంబాలకు నష్టపరిహారం ఒక విషయమని ప్రతిపక్షాల ధీమా. వేలాది నిర్బంధితులూ విడుదలయ్యారనికూడా వారి సంతృప్తి. కాని విడుదల కాకూడని జాబితా వున్నట్లు జనానికింకా తెలియలేదు. ప్రతిపక్షాలు గప్‌చిప్. కొన్ని తెగించి నిజం చెబుతున్నాయి. కొన్ని రాజకీయ ఒప్పందాల కింద సహజీవనం కింద కుత్తుకలు పిసుక్కుంటున్నాయి.

విడుదలై వచ్చిన లక్ష్మి తండ్రి సుశీలమ్మగారికి ధైర్యం చెప్పాడు. వేణుగోపాలరావు గొప్ప మనిషన్నాడు. దేవుడనలేదు. అయినా సుశీల సగం పిచ్చిదైంది. యాంత్రికంగా వుంటున్నది. జీవితం విరిగిపోయింది.

కల్యాణి రాత్రిపూట వచ్చి తోడుగా పడుకుని వెళ్తున్నది. ఎన్నో విషయాలు చెబుతున్నది—"శీలం చెడిన స్త్రీకి బతికే హక్కులేదనడం దుర్మార్గం. స్త్రీ కేవలం అనుభవించదగిన తాజాఫలం కాదు. జీవిత భాగస్వామి - శ్రమ దోపిడి అంతర్భాగంగానే స్త్రీ అలా బానిస, అనుభవైకవేద్యం చేయబడింది. సమసమాజం ఆ బానిసభావాన్ని నిర్మూలిస్తుంది. మీ వేణూ నేను వేలాదిజనం ఆ దిశలోనే వున్నాం. ఈ సమ్మె ఆ దిశలోనే సాగింది. ద్రోహులు అన్నిట్లో వుంటారు. అక్కా భయపడకు వేణు కేవలం భర్తకాదు" అని కల్యాణి వాక్యాలు విన్నా తృప్తి కలుగలేదు. ఒక రాత్రి కల్యాణి రాలేదు. నిద్ర మాత్రలు వెంట తీసుకొని, లక్ష్మి పడుకున్నది చూసి, రైలుపట్టాలవైపు నడిచింది. మాత్రలు వేసుకొనివచ్చే రైలుకు ఎదురుగా పడుకుంది. అక్కడే దూరాన ఆగిన మరో రైలుపెట్టెలో సమావేశమైన కల్యాణి ఆ నీడను చూసి పరుగెత్తుకొని వచ్చి సుశీలను పైనవేసుకొని పడిపోయింది వెనక్కి. రైలు వెళ్ళాక చూడగా సుశీలమ్మగారు. మిగతా కార్మిక సోదరులూ వచ్చారు.అందరూ సుశీలమ్మను ఇల్లుచేర్చారు.

ఉదయం తలుపు తట్టిన చప్పుడు విని కల్యాణి తలుపు తీసింది, లక్ష్మిని వెంట తీసుకొని వెళ్ళిపోతూ "వేణూ జాగ్రత్త" అని హెచ్చరించింది. వేణు తలుపువేశాడు. వెళ్ళి చూస్తే వరండాలో పడగ్గదికి ముందున్న చాప మీద అలసి పడుకొని వుంది తన సుశీల— నిద్రాభంగం చేయొద్దని వెళ్ళి పడగ్గది మంచం మీద పడుకున్నాడు—నిద్రపట్టింది.

సుశీలకు మెలకువ వచ్చింది—రైలుపట్టాలకు బదులు ఇక్కడున్నందుకు ఆశ్చర్యపోయింది. లక్ష్మికోసం చూసింది. లేదు— కల్యాణీ లేదు—హ్యాండ్ బ్యాగ్ అలాగే చాపపక్కన వుంది. పడగ్గది చూసింది. కింద బూట్లు విడిచివున్నాయి. పైన మంచంమీద తన వేణు నిద్రపోతున్నాడు. లేచి పరుగెత్తింది దగ్గరగా — ఛీ: తాకరాదనుకొని

వెనక్కి మళ్ళింది-అదే పడగ్గది. తన శారద రాత్రుల పరిమళ స్పర్శల స్మార మందిరం-కాని దుర్గంధభూయిష్టమైంది. తా ఇక పనికి రాను అనుకొని తలుపుకు త కొట్టుకొని ఏడుస్తున్నది.

తలుపు చప్పుడువిన్న వేణు ద్రలేచాడు. వెళ్ళి సుశీలచేయి పట్టుకొని ంచందాకా తీసుకవచ్చాడు-సుశీల నిలుచొని డుస్తూంది.

"నీవు విన్నా నాకు సుశీ వే నేడూ సుశీలవే. మన సంబంధం కేవ శారీరికం కాదు. అది ఒక రకమైన శరీరవ్యాపారం— చిన్ననాటినుండీ కలిపి పెరిగాం. థలు చెప్పు కున్నాం. కలలు కట్టుకున్నాం. ఒక దుర్మార్గుడు మన కలల్ని క్షణకాలం చెరబ గానే మన జీవితం భగ్నమైనట్టేనా?! — ప్పు—అది చాల పొరపాటు అంచనా — శీ ం చెడడం బాగుపడడం అనేది పరిస్థితుల ర్ణయం— సమాజదౌష్ట్యం. నీవు ఎల్లకాలం కు పవిత్ర మైన సహధర్మచారిణివే—సుశీల ! — బాధ పడకు. సంస్కృతిలేని అధికారం ంతకంటే భిన్నంగా ప్రవర్తించదు. వారినలా సంస్కార శూన్యులుగానే వుంచి రాజ్యం చేస్ ంది స్వార్థ పరకూటమి. ఈ సమాజం మా ాలి—ఈ వ్యవస్థ ాశనం కావాలి. ఇలాంటి దుర్మార్గం మరెవ్వ కీ జరగరాదు — అందుకే మా పోరాట ."

ఇన్ని చెప్పినా అలాగే ఏడుస్తూ నిలుచున్న సుశీలను మళ్ళీ దగ్గరికి తీసి "సుశీలా ఇప్పటికీ నీవు నా గారాల సత్యభామవే—నేను హేతు వాదిని. నాకీ సెంటిమెంట్లు లేవు. మనిషిని కేవలం క్తమాంసాల కళేబరంగా మాత్రమే చూడను. నా సిద్ధాంతం అదికాదు. నీవే నా యజమా రాలివి." ఆ మాటలనగానే ఏడుస్తూ కౌగిలి చేరింది. వేణు కౌగిట్లో అలాగే ఆ రోజంతా వుండిపోయింది. వేణు నిజంగా కొత్తగా కనిపిస్తున్నాడు. గదులు మళ్ళీ శుభ్ర పడ్డాయి. గోడలమీద ఏ చిత్రాలూ లేవు.

సుశీల గదుల్ని ఊడ్చి చెత్తను బయట పారేసింది. కాలం మొదట మందంగా సాగినా క్రమంగా వేగంలోకి వచ్చింది. సుశీల లేబరు కాలనీలో పాఠాలు చెబుతూ వుంది. గుడిశల వాళ్ళు సు లమ్మను గౌరవంగా చూస్తున్నారు. జీవితం ంత ముందుకు నడిచింది.

ఓ రోజు పాఠంచెబుతూ స్కూల్లో పడి పోయింది సుశీల. డాక్టరు కిశోరు వచ్చాడు పరీక్షించా ు-గాభరాపడవద్దన్నాడు. సుశీల తల్లి కాబోతుందన్నాడు. ఈ విషయం సుశీలడ్యూటీ నుండి వచ్చిన వేణుకు చెప్పింది—ఏడ్చింది.

"వేణూ ఆపాపపు చిహ్నానికి నేను తల్లిని కాలేను. గర్భం తీసివేయాలి—ఆ భయంకర మైన పీడకల కదలాడే బొమ్మకారాదు."

"డియర్ - అది వాస్తవం - నీ ర మాంసాల్ని నీవు కాదనగాదు - నేను తండ్రి నవడానికి సిద్ధంగా వున్నా - నీకెందుకు దిగులు!—దటీజ్ ది రియాలిటీ. లెటజ్ ఫేసిట్ - నీవు చాల నీరసంగాకూడా వున్నావు— అబార్షన్ నిన్ను ప్రమాదంలో వేస్తే ఎట్లా?"

"వేణూనీవు...." అంటూకౌగలించుకుంది.

"దేవుణ్నిమాత్రం కాను. ఈ దుర్మార్గపు వ్యవస్థను మార్చడానికి ప్రయత్నం చేసే ఒక సాదా సిపాయిని - మామూలు మనిషిని."

"వేణూ కొన్నాళ్ళు శెలవుపెట్టు—ఎటైనా వెళ్దాం."

"ఎటో ఎందుకు సుశీలా?—కొబ్బరి తోటలకే - ఏమంటావ్!?"

"ఛీపో!"

"సుశీలానీవెప్పుడూనాకలలోని కల్పనవే."

"నిజం కాదంటావు—అంతేనా."

"నిజంగా నిజానివి—నా సుశీలవు." ★


